## క్లుప్తంగా

### ఆర్థిక సాయం



మృతుని భార్యకు నగదును అందిస్తున్న సుప్రియ

**తాడిమర్రి:** మండలంలోని చిన్నిచిగుళ్లరేవు గ్రామంలో రెండు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన భోగం శివయ్య కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే సతీమణి సుప్రియ రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. ధర్మవరంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మృతుని భార్య లక్ష్మీదేవికి ఆమె నగదు అందించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ ప్రభుత్వం అండగా ఉంటుంది. అధైర్య పడకండని ధైర్యం చెప్పారు. భర్త మృతితో ప్రభుత్వం అందించాల్సిన పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఊటుకూరు కృష్ణారెడ్డి, తలారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

### పండ్ల మొక్కల సాగుకు దరఖాస్తు చేసుకోండి

**ఓడీ చెరువు:** ఉపాధి హామీ పథకం ద్వారా మెట్టభూముల్లో పండ్లమొక్కల సాగుకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఎంపీడీఓ పోలప్ప, ఏపీడీ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఐదెకరాలు లోపు ఉన్న వారు అర్హులన్నారు. ఉపాధి పనుల్లో రోజువారి కూలీల హాజరు శాతం పెంచాలన్నారు. ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం లో ఏపీడీ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ జనార్దన్, తదితరులున్నారు.

**గాండ్లపెంట:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పండ్లతోటల పెంపకానికి ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవచ్చునని బుధవారం ఎంపీడీఓ మంజునాథ్ తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు వన్‌బీ, పట్టాదారు పాసు పుస్తకం , సన్నకారు రైతు సర్టిఫికెట్, బ్యాంకు, ఆధార్, రేషన్ కార్డ్ జిరాక్స్ తీసుకురావాలన్నారు.

### జాతీయస్థాయి పోటీల్లో సత్తా



విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

**ఓడీ చెరువు:** ది డ్రీమ్ 2022–23 సంస్థ వారు నిర్వహించిన నేషనల్ ఆర్ట్ కాంపెటీషన్‌లో ఓడీ చెరువు హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో ఏకంగా ఆరు మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ఆర్ట్ టీచర్ లక్ష్మీపతి బుధవారం తెలిపారు. పతకాలు సాధించిన సీమాసాదియా, తేజశ్విని, టీ.ఎస్.ఆల్ఫియా, ఇలియాజ్, షారుక్, నవీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం అభినందన సభ నిర్వహించారు. ఆర్ట్ టీచర్ లక్ష్మీపతిని ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

### నిధులు సమకూర్చుకోవాలి



మాట్లాడుతున్న డీఎల్‌డీపీఓ శివకుమారి

**కనగానపల్లి:** గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు స్థానికంగానే నిధులు సమకూర్చుకోవాలని డీఎల్‌డీపీఓ శివకుమారి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పన్నుల సేకరణపై స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్య పనులు, పన్ను వసూళ్లపై కార్యదర్శులతో చర్చించారు. సమావేశంలో ఈఓఆర్డీ అనిల్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.

### కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాడిమర్రి:** దాడితోట, నార్శింపల్లి ప్రభుత్వ పాఠశాలలు, తాడిమర్రిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో బుధవారం వైద్యాధికారులు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. 'వైఎస్సార్ కంటి వెలుగు' కార్యక్రమంలో భాగంగా రెండు నెలల క్రితం కంటి వైద్యాధికారులు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 39 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి, కళ్ల అద్దాలకు పంపారు. ఏఎన్‌ఎం కృష్ణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కళ్ల దోషాల నివారణకే..**

**బత్తలపల్లి:** కంటి దోషాల నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు పథకం కింద పరీక్షలు నిర్వహించి, ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తోందని వైద్యాధికారి గంగిరెడ్డి అన్నారు. బుధవారం బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాల, మాల్యవంతం ఉన్నత పాఠశాల, నల్లబోయనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అద్దాలను పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ రాజశేఖర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.

# పథకాలతో ఇంటింటా వెలుగులు

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**పుట్టపర్తి అర్బన్:** సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు వికసిస్తున్నాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండలం పైపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 95 శాతం ప్రజలకు పథకాలు అందించామన్నారు. ఇంకా అర్హులుంటే ముందుకొచ్చి పథకాలు అందుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క పథకాన్ని కూడా 5 ఏళ్ల నడపలేదన్నారు. టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు దండుకోవడానికే సమయం సరిపోయిందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని కరపత్రాల ద్వారా వివరిస్తూ ప్రజలను, లబ్ధిదారులను ఉత్సాహపరుస్తున్నామన్నారు. సంక్షేమానికి గుర్తుగా ప్రతి ఒక్కరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓటుతో ఆశీర్వదించాలన్నారు. కాగా, పైపల్లిలో మొదట హరిజన వాడకు వెళ్లగానే చాలా మంది డప్పు కళాకారులు డప్పు వాయిస్తూ ఉత్సాహపరిచారు. సార్, మా కాలనీకి, మా ఇళ్లకు ఇంత వరకూ ఎవరూ రాలేదు మీరు మాత్రం నాలుగైదు సార్లు రావడం చాలా సంతోషంగా ఉందని ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మాధవప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్‌నాయక్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీ రంగన్న, మండల కన్వీనర్ నరసారెడ్డి, ఏడీసీసీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, సర్పంచ్ కుల్లాయిరెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు గంగాద్రి, చంద్రశేఖర్, సురేంద్రరెడ్డి, శేషాద్రిరెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసనాయక్, మోహన్‌నాయక్, కన్యాకుమారి, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళి**

**నల్లమాడ:** పాతబత్తలపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యులు దస్తగిరి(55) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి దస్తగిరి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని భార్య పాతీమా, కుమారుడు మహమ్మద్ రఫీని ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు నరసింహమూర్తి, రామకృష్ణారెడ్డి, నారపరెడ్డి, రాజారెడ్డి, కొక్కంటి శ్రీనివాసరెడ్డి, హరినాథరెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, రామప్ప, పురుషోత్తంరెడ్డి తదితరులున్నారు.

• పుట్టపర్తికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు బిల్డర్ శివ అల్లుడు మనోజ్ (30) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం పుట్టపర్తి పట్టణంలో ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువుభాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు బిల్డర్ మల్లికార్జున, బెస్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఓడీ చెరువు:** కొక్కంటిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్వర్ సాబ్ కుమారుడు బషీర్ (45) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మృతునికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట సచివాలయ మండల కన్వీనర్ ఆనందరెడ్డి, సర్పంచు వెంకటరమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, నాయకులు బోర్‌వెల్ జనార్దన్‌రెడ్డి, మున్వర్, కేశప్ప, తదితరులు ఉన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం:** పట్టణంలోని 40 వార్డులలో సమానంగా అభివృద్ధి పనులు చేపడుతూ ధర్మవరం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 6వ వార్డులో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. వార్డులో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు ప్రజలు కాలనీలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఆ స్తంభాలను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మరికొంతమంది సాంకేతిక కారణాలతో పలు పథకాలు అందడం లేదని చెప్పగా.. సచివాలయ సిబ్బందితో మాట్లాడి అర్హులైన వారందరికి పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. నేతన్న నేస్తం పథకం ద్వారా ప్రతి యేడాది రూ.24 వేలు చేనేత కార్మికుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నారన్నారు. చేనేత కార్మికులకు 1.50 సెంట్ల స్థలంలో మగ్గం షెడ్‌తో పాటు ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కౌన్సిలర్ కాచర్ల లక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ కాచర్ల అంజి, పట్టణ సచివాలయ కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విజయ్, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సబ్ స్టేషన్ల నిర్మాణాలతో నాణ్యమైన విద్యుత్**

**ధర్మవరం రూరల్:** వ్యవసాయ బావులకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా నియోజకవ్యాప్తంగా సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గొట్లూరు గ్రామ సమీపంలో రూ.2.50 కోట్లతో 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక్క రైతు విద్యుత్ లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడకూడదన్నారు. అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్‌ఈ సురేంద్ర, డీఈఈ గోపీ, ఏడి శ్రీకాంత్, తహసీల్దార్ యోగీశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు





ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి, ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లిం మైనార్టీలు

**కదిరి:** ముస్లింలకు పరమ పవిత్రమైనది రంజాన్ మాసం. ఈ నేపథ్యంలో కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కదిరి పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విందుకు ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే వారితో కలిసి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయనే స్వయంగా వడ్డించడంతో పాటు కలిసి భోంచేశారు. హాజరైన వారందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**తాడిమర్రి:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి మహేంద్రనాథ్ గ్రామస్తులకు సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన చిల్లవారిపల్లిలో గ్రామస్తులకు వైద్య చికిత్సలు అందించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇంటింటా తిరుగుతూ దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓలు మనోహర్‌బాబు, నారాయణస్వామి, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి జన్మదినం

**చెన్నేకొత్తపల్లి:** మండలంలోని ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణలో బుధవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే నాయకులు ముందుగా కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ ముత్యాల అంజలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, సర్పంచులు ధనశ్రీ, ఓబులేసు, జయరాంరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**కొత్తచెరువు:** రంజాన్ సందర్భంగా 50 మంది పేద ముస్లిం కుటుంబాలకు సత్యసాయి భక్తులు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్థానికంగా ఉన్న ప్రభాత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ మహిళా చేయూత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, సత్యసాయి భక్తులు మౌనిక అన్నముల్లార్, లలిత జవహరీ లాల్ యాంజెల్, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పద్మావతి, యల్లమ్మ, తహాసీన్, పావని, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

**పుట్టపర్తి టౌన్:** నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఏడీఎఫ్ఓ నాగరాజునాయక్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం కొత్తచెరువు ప్రాథమిక ప్రభుత్వాసుపత్రిలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో తరుచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం సిబ్బంది చేసిన ప్రదర్శనలు ఆలోచింపజేశాయి.

# వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుల నియామకం



బీఆర్ కేశవ



నాగమల్లారెడ్డి



పీవీ భాస్కర్‌రెడ్డి



జి.శేషురెడ్డి

**సాక్షి, పుట్టపర్తి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా మండలానికి ఓ పరిశీలకుడు, సహ పరిశీలకుడిని నియమించారు. ఈమేరకు నల్లమాడ, ఓడీ చెరువు మండలాలకు సంబంధించి పరిశీలకుడు, సహ పరిశీలకుడిని బుధవారం ఎంపిక చేసినట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యాలయం సమన్వయకర్త డీఎస్ కేశవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నల్లమాడ మండల పరిశీలకుడిగా బీఆర్ కేశవ, సహ పరిశీలకుడిగా నాగమల్లారెడ్డిని ఎంపిక చేశారు. ఓడీ చెరువు మండల పరిశీలకుడిగా పీవీ భాస్కర్‌రెడ్డి, సహ పరిశీలకుడిగా జి.శేషురెడ్డిని నియమించారు. కొత్తగా ఎంపికైన వారు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన పదవులను బాధ్యతగా నిర్వర్తిస్తామని.. వైఎస్సార్‌సీపీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతామని చెప్పారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక హోదా కోసం సైకిల్ యాత్ర

**కనగానపల్లి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ ఒక దివ్యాంగుడు ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం కనగానపల్లి చేరుకొంది. మూడు చక్రాల సైకిల్ మీద యాత్ర చేపట్టిన దివ్యాంగుడు ఎన్.ప్రసాద్ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి యాత్ర విశేషాలను తెలియజేశారు. ఓ సామాన్య పౌరుడిగా రాష్ట్రానికి న్యాయం జరగాలనే ఈ యాత్ర చేపట్టానన్నారు. సైకిల్ యాత్ర నిరాటంకంగా కొనసాగిందుకు స్థానిక అధికారులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది దివ్యాంగునికి ఆర్థికసాయం అందించి ప్రోత్సహించారని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

**చెన్నేకొత్తపల్లి:** బిసినేపల్లిలో ఆత్మహత్యకు పాల్పడిన రైతు మురళీధర్‌రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. బుధవారం జెడ్పీటీసీ గోవిందరెడ్డి ఎంపీపీ అంజలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నారెడ్డి, నాయకులు ఎస్‌టీడీ శ్రీనివాసరెడ్డి, సింగం హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పార్లపల్లిలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**నల్లచెరువు:** ఉప్పార్లపల్లిలో 100 మంది ముస్లింలకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, బత్తల వెంకట రమణ, లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు లోకేశ్వర్ రెడ్డి, కదిరి పట్టణ అధ్యక్షుడు బావుద్దీన్, ముతవలి హైదర్ వలి, బావాఖాన్, శ్రీదర్‌రెడ్డి, రాంకిషోర్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు గఫూర్ సాబ్, కరీం, ముస్తఫా, కల్లిపల్లి శ్రీనివాపులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో రాష్ట్రం సుసంపన్నం



గంగిరెడ్డిపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న సోమశేఖర్‌రెడ్డి

**బత్తలపల్లి:** జగనన్న పాలనలో రాష్ట్రం సుసంపన్నమైందని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని వడ్డెర కాలనీ, విద్యాధరి పాఠశాల, టీచర్స్ కాలనీల్లో బుధవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట సాకే గోపాల్, ఈడిగ కృష్ణా, కొండారుపల్లి శేఖర్, వడ్డె తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

**నల్లచెరువులో..**

**నల్లచెరువు:** కుంట్లపల్లోల్లపల్లిలో మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గృహ సారథులు, వలంటీర్లతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సోమిరెడ్డి, గంగిరెడ్డి, శివారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

**'జగనన్నే మా భవిష్యత్'**

**ఓడీ చెరువు:** కొండకమర్ల పంచాయతీ పరిధిలోని గంగిరెడ్డిపల్లి,శేషయ్యగారిపల్లి తండాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఆయన తనయుడు చక్రధర్‌రెడ్డి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మా నమ్మకం నీవే జనగన్న కరపత్రాలు ఇంటింటా పంచిపెట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, వచ్చే ఎన్నికల్లో రెండవ సారి సీఎం సీటులో కూర్చోబెట్టాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సంక్షిప్త సమాచారం

**అగ్ని ప్రమాదాలతో జాగ్రత్త**

**ధర్మవరం రూరల్:** అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ధర్మవరం అగ్నిమాపక అధికారి యు. రాజు సూచించారు. బుధవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శ్రీదేవి నర్సింగ్ హోం వద్ద అవగాహన కల్పించారు.

**చట్టాలపై అవగాహన**

**రామగిరి:** కొత్తగ్యాదికుంట గ్రామంలో టింబక్ట్ కలెక్టివ్ ఆధ్వర్యంలో మహిళా శక్తి సొసైటీ సభ్యులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, బాల్యవివాహాలపై గ్రామస్తులకు వివరించారు. మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు వహీదా, సీఈఓలు కాంచన, చిట్టెక్క, తులసి తదితరులు పాల్గొన్నారు.

**డ్రిప్పు పైపులకు నిప్పు**

**ధర్మవరం రూరల్:** కుణుతూరు వ్యవసాయ పొలంలో బుధవారం ఆకతాయిలు నిప్పు పెట్టడంతో రిటైర్డ్ తహసీల్దార్ రహమాన్ తోటలోని డ్రిప్పు పైపులు, గడ్డి వాము, ప్లాస్టిక్ పైపులు, షెడ్డు తదితర వస్తువులు మంటల్లో కాలిపోయాయి. సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లిందని రహమాన్ తెలిపారు.

**2 నుంచి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం**

**కొత్తచెరువు:** మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 2వ తేదీ నుంచి 31 వరకూ కొత్తచెరువు జూనియర్ కళాశాల మైదానంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విజయ్‌కుమార్ తెలిపారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలకు చెందిన 8– 18 సంవత్సరాల యువతీయువకులు పాల్గొనవచ్చన్నారు.

**శిక్షణ సద్వినియోగం చేసుకోండి**

**గాండ్లపెంట:** లోకోస్ యాప్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రగతి మహిళా కార్యాలయంలో బుధవారం కదిరి, ఓడీసీ క్లస్టర్‌లలోని ఏపీఎం, సీసీ, వీఓఏలకు శిక్షణ కార్యక్రమాన్ని పీడీ ప్రారంభించారు. ఏపీఎంలు నాగరాజు, రామమోహన్, రమణప్ప, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు సంధ్యారాణి పాల్గొన్నారు.

**ప్రచార భేరిని జయప్రదం చేయండి**

**కనగానపల్లి:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం మండల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కనగానపల్లిలో ప్రచారం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహదేవ, సీపీఎం మండల కార్యదర్శులు బాలరాజు తదితరులున్నారు.

**సీపీఐ ర్యాలీ**

**ఎన్పీకుంట:** మండల కేంద్రంలో బుధవారం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారభేరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేపీ రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వల్లంరాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**చలివేంద్రం ఏర్పాటు**

**ఎన్పీకుంట:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ రవినాయక్ బుధవారం ప్రారంభించారు. వేసవి దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

**బత్తలపల్లిలో..**

**బత్తలపల్లి:** బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు విరివిగా దాతలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. డీటీ సునీత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, వీఆర్‌ఓలు రవికాంత్‌రెడ్డి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.